BOOK POST- PRINTED MATTER Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 2 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 సెప్టెంబర్ 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.


★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

దేవుడంటే బైబిలు స్పష్టంగా ఏం చెప్పిందో ఓ సారి చూద్దాం...

**★ ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, 'వాక్యము' దేవుడై యుండెను.**

చదివారుగా వాక్యము దేవుడని బైబిలు ఖండితంగా చెప్పింది.

*(ఇక చదవండి... 2వ భాగం)*





కాబట్టి మనలో అనేకులు వాక్యములోనే దేవున్ని చూడగలుగుతున్నారు. అట్టివారే దేవునిచే ఘనపరచబడి మహిమ పరచబడుతున్నారు. అందుకు విరుద్ధంగా నేటి దినాల్లో ఎవరైనా ఓ రూపంలో దేవుడు మాకు కనబడ్డారని చెప్పినా, స్వరంతో మాట్లాడారని చెప్పినా అదంతా లేఖన వ్యతిరేకమే! ఆ విధంగా వారు లోకస్తులను మభ్యపెడుతున్నారని ఎరగాలి. అట్టివారు కొంతకాలం ప్రసిద్ధి చెందినా తుదకు శ్రమలపాలు కాగలరు. వారేకాదుగాని అట్టివారి కుటుంబం కూడా శ్రమనుపాలౌతుంది. వారిని అనుసరించే అనుయాయులు కూడా ఆలాగుననే శ్రమలపాలవక తప్పదు సుమా! అందుక్కారణం వారి లేఖన వ్యతిరేకతే. అది గ్రహించి అట్టి వారు దేవుని యెడల తనను తాను తగ్గించుకోవాలి. లేఖనానుకూలురుగా మారాలి. అలా మారితే వారు క్షమించబడగలరు. మీలో ఎవరైనా అలాంటి వారుంటే ఇది చదివినప్పటినుండైనా మారండి. మరింత తెల్సుకొనేందుకు సంప్రదించండి. మనం ఆశీర్వాదపాత్రులమగుటకే దేవునిచే పిలువబడ్డాం. ఏర్పాటుచేయబడ్డాం. దిన దినం వాక్యాన్నెరుగుతూ దేవునిలో బలపడాలి. లోకస్తులకు ఆశ్చర్యకరంగా కన్పిస్తూ చర్చలకు కారణభూతులమవాలి. ఈ విషయాన్ని ఈ లోకంలో ఉన్నంతకాలం మరువకండి. ఆ వాక్యమే దేవుడు. ఆ దేవుడే 'నమ్మదగినవాడు'. కాబట్టి వాక్యాన్ని ప్రేమించండి. ప్రతిదినం చదివిన వాక్యాన్ని గ్రహించండి. అనేకులతో పంచుకోండి. మనచే చదువబడుతున్న వాక్యమే మన ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన వాక్యరూపాన ప్రతిదినం మనల్ని దర్శించే దేవుడు. మనం కూడా ప్రతిదినం ఆయన్ను వాక్యంలో ప్రత్యక్షంగా చూడగలం. వాక్యంలో ఆయన్ను చూచే స్థితికి ఎదుగుటే ఆశీర్వాదం. ఆయన వాక్యరూపాన మన హృదయంలో నిండుతుంటే మన బ్రతుకులు పండక మానవని ఎరగండి. హృదయం నిండినదాన్ని బట్టియే నోరు మాట్లాడుతుందని *2లో*

THERE IS ONE TRUE GOD — 2లో..
క్రైస్తవనాడుకు ఆశీర్వాదం (ఎడిటోరియల్) / దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం — 3లో..
తండ్రికి ఇష్టమైన కార్యము — 4లో..
వ్యక్తి ఆరాధన (చాకిరేవు) / క్రైస్తవనాడు విజయ కారణాలు... — 5లో..
ఇశ్రాయేలు – దైవాశీర్వాదం / బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు – జవాబులు — 6లో..
తెలుసుకుందాం 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా' — 7లో..
CBCNC ఆస్తుల పరిరక్షణకై 'ఛలో కాకినాడ' సక్సెస్ — 8లో..

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు
www.christavanaadu.com
ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవనాడును చదివేందుకు ఇప్పుడు వీలుంది. కాబట్టి మీ వారికి ఈ వెబ్‌సైట్‌ను పరిచయం చేస్తే దేవుని వాక్యంలో బలంగా ఎదిగేందుకు ఓ స్నేహితునిలా ఉంటుందన్నది మా నమ్మకం. పరిచయం చేస్తారుకదూ..!

**N**orth **E**ast **W**est **S**outh


## ఘనంగా వైయస్ తొలి వర్ధంతి!



రాష్ట్రవ్యాప్తంగా వైయస్ అభిమానులు ఆయన తొలి వర్ధంతిని ఘనంగా జరిపారు. పార్టీలో రెండు గ్రూపులు స్పష్టంగా కన్పడుతున్నా కొందరు వైయస్ వర్ధంతి సభల్లో పాల్గొని ఆయన పట్ల తమకున్న విధేయతను చాటారు. మంత్రుల్లో కొందరు తమ పదవులు వైయస్ పెట్టిన బిక్షేనని బహిరంగానే ప్రకటించారు.

కొందరేమో తమకు వైయస్ అంటే అభిమానమున్నా అధిష్టానానికి విధేయులంగాబట్టి జగన్ ఓదార్పుయాత్రలో పాల్గొనలేకపోతున్నా మంటున్నారని పార్టీ క్రిందిస్థాయి వర్గాల్లోని వారంటున్నారు. వైయస్ జగన్ మాత్రం షరామామూలుగానే తన యాత్రను కొనసాగిస్తూనే ఉన్నారు. ఓదార్పుయాత్ర పార్టీలో ఎన్ని కల్లోలాలు సృష్టించనుందో వేచి చూడాల్సిందే!

## ముఖ్యమంత్రి రోశయ్యకు స్వల్ప అస్వస్థత!




ముఖ్యమంత్రి కె. రోశయ్య స్వల్ప అస్వస్థతకు లోనైయ్యారు. అందువల్ల దివంగత నేత వైయస్ వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన సంపూర్ణంగా పాల్గోలేకపోయారు. అనేక ఒడుదుడుకుల మధ్య ఏడాది పాలన గావించారు. పాలనలో తనకున్న అపార అనుభవం ఆయనకిప్పుడు ఎంతో ఉపకరించింది. పాలనలో అందరిని సమన్వయ పరుస్తూ అధిష్టానం, ప్రజల మన్నలను కూడా చూరగొంటున్నారు. విభేధించేవారిని సహితం తనదైన శైలి 'చెప్పకనే చెబుతున్న' ధోరణిలో నడిపిస్తున్నారు. ఆయన పాలనాదక్షతకు గ్రూప్-1 పరీక్షల నిర్వహణే కొలమానం అంటున్న విశ్లేషకుల మాటలు పార్టీ కేడర్లో నూతనోత్సహాన్ని నింపుతున్నాయని తెలుస్తోంది.

**ముఖ్యమంత్రి రోశయ్యగారి సంపూర్ణ ఆరోగ్యం కొరకు మరింత స్థిర పాలనకొరకు ప్రార్థించాల్సిన అవసరం మనకుంది. తద్వారా క్రైస్తవులకు రావాల్సిన, చేరాల్సిన సమస్త సదుపాయాలను పొందుకోగలం. పాలకుల కొరకు ప్రార్థించాలన్నది 'దేవుని చిత్తం'. ప్రార్థించాలని మిమ్మల్ని కోరుటే గాక ... మేమూ ప్రార్థిస్తున్నాం. - క్రైస్తవనాడు.**

## ఎవరికుంది నిజాయితీ..?!





ఏ ఛానల్ చూచినా, ఏ నాయకుడైనా వేలకోట్లు, లక్షకోట్లు దోపిడీ అంటూ ఒకరిపై ఒకరు బురదజల్లుకొనుట కన్పడుతుంది. దీనివల్ల ప్రజలకు ఒరిగిందేంటి? ఆలోచించే వారెవ్వరు? వారి వాదనలే నిజమైతే? వీళ్లా మన పాలకులు అని సిగ్గుతో తలదించుకొవాల్సిందేనంటూ బాధను వెలిబుచ్చేవారు అన్ని పార్టీల్లోనూ ఉన్నారు. ప్రజావసరాలు మరుగన పడిపోతున్నాయి. అందుకు తగ్గ చర్చలుగాని, పాలనా విధానాలుగాని అమలు జరుగుతున్నట్లే లేదు. ఇది మాత్రం ప్రజలందరికి కళ్లకట్టినట్లు తెలుస్తుంది. ఈ నాయకులు ప్రజాగ్రహం చవిచూడకముందే మేల్కొని తమ నిజాయితీని నిరూపించుకోవాలంటున్న కార్యకర్తలూ ఉన్నారు. ఇకపైనైనా ఒకరిపై ఒకరు ఆరోపణలు మానాలి. ఆధారాలుంటే బయటపెట్టి కాలయాపన కబుర్లకు ఇకనైనా తెరదించాలి. 'ఎవరికుంది నిజాయితీ?' అంటూ ప్రజలు అడుగక ముందే నాయకుల్లో మార్పు రావాలి. నాయకుల మధ్య నున్న విభేదాల వల్ల ఇప్పటికే రాష్ట్రం ఎంతో వెనుకబడిపోతుంది. రాబోవు నెలల్లో పాలన మరింత క్లిష్టతరం కాబోతుందనుట నిర్వివాదాంశం. అధికార పార్టీవారు ఇప్పటినుంచైనా సమగ్రపాలనందించేందుకు ప్రయత్నించాలి. లేకుంటే తెలంగాణ సహా అనేక వివాదాలు చుట్టుముట్టి పాలన సక్రమంగా జరిగేందుకు అవకాశం ఉండకపోవచ్చు. ఈ విషయం అనుభవశాలియైన ముఖ్యమంత్రి రోశయ్యకు తెల్సినా మంత్రులు, పార్టీకేడరంతా సహకరించాలిగా? ఏం జరగనుందో కాలమే చెప్పాలి!

(సక్రమ పాలనకు క్రైస్తవులమైన మనం దేవుని ప్రార్థిస్తూ... మనవంతుగా సహకరిద్దాం. అది దేవునిచిత్తం)

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటిపేజీ తరువాయి...)*

యేసే చెప్పారు.. గమనించండి. మనమలా దేవున్ని అనగా వాక్యాన్ని ప్రేమిస్తుంటే మనకు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుతాయి. ఇది దేవుని వాక్యం మన కిచ్చిన భరోసా. నేను నా కుటుంబం అది నమ్మాం. మేం ఊహించన కార్యాలెన్నో దేవుడు మాయెడల చేసారు.. చేస్తూనే ఉన్నారు.. చేస్తూనే ఉంటారు. అందుకవసరమైనవన్ని సమకూరుతూనే ఉన్నాయి. అందుకు 'దేవునికి స్తోత్రం'. ఈ సంగతి నన్ను నాకుటుంబాన్ని అతిదగ్గరనుంచి చూచిన వారెందరో ఇస్తున్న సాక్ష్యానికి అక్షరూపం . మావలే నేడు లోకంలో అనేక కుటుంబాలు యేసుక్రీస్తుకు సాక్షులుగా ఉన్నాయి. మాబోటివారెందరో ఆయన్ను 'నమ్మదగిన దేవుడని' ప్రకటించుటకు కారణాలనేకం. రోజురోజుకు మా జీవితాల్లో ఎన్నో కార్యాలు జరుగుతూ మా ఎదుగుదలను లోకానికి ప్రస్ఫుటంగా కనబడజేస్తుంది. ఇలా అనేక సాక్ష్యాలు క్రైస్తవ కుటుంబాల్లో వినగలం, చూడగలం. దేవుడన్నవాడు మనచే ఆరాధింపబడుతూ పూజింపబడు తున్నాడంటే ఆ దేవుడు మనల్ని అంతము వరకు కాపాడినవాడై వుండాలి. మన మరణాంతరం కూడా ఆయన మనల్ని తన యొద్దకు చేర్చుకోవాలి. అప్పుడే మనం ఆయన్ను 'నమ్మదగినదేవుడని' లోకానికి ఘనంగా ప్రకటించగలం. యేసుక్రీస్తు మనల్ని విడువను ఎడబాయను అన్నారు. సదాకాలము మీతో ఉంటానని వాగ్దానం చేసారు. వాగ్దానం చేసినవాడు నమ్మదగిన వాడని బైబిల్లో ఆయన్ను గూర్చి వ్రాయబడింది. అంతము వరకు మనల్ని ఆయన స్థిరపరుస్తారని కూడా చెప్పబడింది. కాబట్టి మనం జీవించి ఉన్నా ఈ లోకయాత్ర ముగించినా ఆయన మనల్ని తన యొద్దకు చేర్చుకొనును. ఇట్టి వాగ్దానాలు ఇచ్చి నెరవేరుస్తున్న యేసుక్రీస్తు వారే 'నమ్మదగిన దేవుడని' ఇప్పటికే ఎందరో ప్రకటిస్తున్నారు. అందుకు బైబిలే ఆధారం. మనమూ ఆలాగుననే బైబిలును బట్టియే ప్రకటించాలి. మేం ప్రకటిస్తున్నాం యేసుక్రీస్తు వారు 'నమ్మదగిన దేవుడని'. మరి, వాక్యం చదువుతూ ప్రొద్దున్న లేచినప్పటి నుంచి రాత్రి పండుకొనే ముందు కూడా ఆయన్ను అనేక కోరికలు కోరుతున్నవారందరూ ప్రకటిస్తున్నారా? సరిచూచుకోవాలి. లేకుంటే కనీసం ఇప్పటినుంచైనా ప్రకటించండి మన ప్రభువైన యేసుక్రీస్తు 'నమ్మదగిన దేవుడని'. ఏమంటారు? అవునంటారా? అవునంటారనే నా ప్రగాఢ విశ్వాసం! సందేహాలున్నా ప్రశ్నలున్నా వ్రాసి మరింత వివరణలు తెల్సుకోండి, అనేకులతో పంచుకోండి. ఆయన 'నమ్మదగిన దేవుడని'. మన బ్రతుకులను నిరంతరం నూతన పరుస్తూ మనకే ఆశ్చర్యం కల్గిస్తూ తద్వారా అనేకులను ఆలోచింపజేస్తున్న ఆయన మనకు ఎంతైనా 'నమ్మదగిన దేవుడు'. అలాగే బైబిల్లో తప్పులు వెదకేవారికి విమర్శించే వారికి ఆయనే దేవుడా? అన్న ఆలోచనతో పరిశోధించే వారికి తానే 'నమ్మదగిన దేవుడనని' తన ఉనికిని లేఖనాల ద్వారా బయల పరుస్తారన్నది నిర్వివాదాంశం. ఆ విధంగాను ఎందరో ఆయన మార్గాన్ని అనుసరిచే వారిని లోకంలో చూడగలం . మన ప్రభువైన యేసుక్రీస్తును పరిశోధిస్తున్న కొలదీ ఆయనే 'నమ్మదగిన దేవుడు' అని ఎవరైనా సుళువుగా గుర్తించగలరు. తద్వారా తండ్రియైన దేవుని మరియు కుమారుడైన యేసుక్రీస్తు యొక్క కృపకు పాత్రులై నూతన జీవితాన్ని పొందుకోగలరు.

**★ ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను: సమస్తమును దేవునివలన నైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను.**

'దేవునికి స్తోత్రము'

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు
www.christavanaadu.com

# THERE IS ONE TRUE GOD



**Dr. P.J. Stephen Paul**

There are five things that help men know there is a God. Not any one of these truths proves in itself that there is a God. But by putting all five together, we have proof of God's being, work and power. Each proof is like one stick. It can be broken across a person's knee. But five sticks are much stronger and cannot be broken.

The Bible does not try to prove that there is a God. Men everywhere already know there is a God, One Who is head over all things. And yet, many people wonder about Who this God is and would like to know many things about Him.

**1. MAN KNOWS THERE IS A GOD BECAUSE OF WHAT HE SEES AROUND HIM.**

How did this world come into being? It could not come into being by itself. Who made it? There is no secret about it. God's World tells Who made the world. "In the beginning God made from nothing the heavens and the earth" (Genesis 1:1). The sky above man and the earth around him prove that Someone made them. This did not just happen. When man makes something, he uses things to make other things. But God did not use anything to make the world. "Let them praise the name of the Lord! For He spoke and they came into being" (Psalm 148:5). These things around man do not tell him Who made the world. But they do tell him that Whoever made it was very great.

**2. MAN KNOWS THERE IS A GOD BECAUSE ALL THINGS WORK AS THEY WERE PLANNED**

Think of the earth, sun, moon and stars. They do not run into each other. They go year after year in the way they were planned to go! Millions of stars were put in their places. Nights and days come and go always as they were planned. Summers and winters come and go always as they were planned. The One Who planned all this had great wisdom. In Psalm 19:1 we read, "The heavens are telling of the greatness of God and the great open spaces above show the work of His hands." God's World also says in Romans 1:20, "Men cannot say they do not know about God. From the beginning of the world, men could see what God is like through the things He has made. This shows His power that lasts forever. It shows that He is God."

**3. MAN KNOWS THERE IS A GOD BECAUSE OF THE WAY PEOPLE ARE MADE.**

The One Who brought man into being had to be greater than man. Man can know and feel and act. Man has something inside him that tells him when he has done wrong. He is not only flesh, blood, and bones, man is able to know right from wrong. This makes him know there is an All powerful God who made man and rules over him. "When I look up and think about Your heavens, the work of Your fingers, the moon and the stars, which you have set in their place, what is man, that You think of him the son of man that You care for him? You made him a little less than the angels and gave him a crown of greatness and honor. You made him to rule over the works of Your hands. You put all things under his feet. All sheep and cattle, all the wild animals, the birds of the air, and fish of the sea, and all that pass through the sea. O Lord, our Lord, how great is Your name in all the earth" (Psalms 8: 3-9)!

**4. MAN KNOWS THERE IS A GOD BECAUSE OF WHAT THE PAST TELLS HIM.**

Man knows the Bible is the Word of God. Early preachers said certain things would happen in the future, and they did happen. Christ came to the earth by a powerful work to do something special for men. The followers of Christ have taken the Good News around the world through the years. Men's lives have been changed as they have put their trust in Christ. Sinful men have never been able to destroy what God has made. These things could only be done through God's power and work. "The kings of the earth stand in a line ready to fight, and all the leaders are against the Lord and against His Chosen One. They say, 'Let us break their chains and throw them away from us.' He who sits in the heaven laughs. The Lord makes fun of them" (Psalm 2:2-4).

**5.MAN KNOWS THERE IS A GOD BECAUSE ALL MEN KNOW THEY NEED A GOD.**

Every person knows there is something wrong in his life. He may not call it sin, but he has a guilty feeling. Every person knows there must be One Who is perfect. He knows there must be Someone Who is head over all. Man needs a leader. The Word of God does not try to prove there is a God. It just tells us about God because men over all the world already know that He is. The Word of God tells us there is only one true God. "The Lord our God is one Lord" (Deuteronomy 6:4)! (Mark 12:29b) Isaiah 44:6b says, "...There is no God besides Me." God is the Head over all things. He is the one and only God.

(విక్టరీ త్రూ జీసస్ మేగజైన్ సౌజన్యంతో...)

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR)

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి:5 సంచిక:2 1-15 సెప్టెంబర్, 2010

# క్రైస్తవనాడుకు ఆశీర్వాదం

ప్రభువునందు ప్రియులకు,

క్రైస్తవనాడు ఐదో సంవత్సరాన అడుగిడుతూ దేవుని యొద్దనుండి అనేక ఆశీర్వాదాలు పొందుకుంటోంది.

క్రైస్తవనాడు పేపరు విడుదలైన నాటి నుంచి మొదటిపేజీలో పైన 'యేసుక్రీస్తు అందరికి ప్రభువు' క్రింద 'సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు ఎంత మనోహరము' అన్న వాక్యములను మార్చుట లేదు. మిగతా పేజీల్లో పైన, క్రింద ఉన్న వాక్యాలు మారుట మీకు తెలిసిందే. మొదటి పేజీలో గల వాక్యాలను మార్చకుండుటకు కారణం... అవి 'దేవుని చిత్తాన్ని' తెలియజేస్తాయి. అవి ప్రకటించుటయేగాక వాటిని ఆచరణలో చూపెడుతున్న కారణాన కూడా దేవుని ఆశీర్వాదాన్ని క్రైస్తవనాడు నిరంతరం నోచుకుంటుంది. ప్రభువైన యేసు పరమునకు వెళ్తూ మనకప్పగించిన పని సువార్త ప్రకటించమని. దాన్ని పైన ఇవ్వబడిన వాక్యము తెలిపితే అందుకు మనందరము ఐక్యత కలిగుండాలని క్రిందఇవ్వబడిన వాక్యము తెలుపుతుంది. మనలో ఐక్యత ఎలా వస్తుంది? **'మన హృదయాల్లో వాక్యమైన యేసు నిండుకుంటుంటే ఐక్యతన్నది దానంతటదే వస్తుంది'.** ప్రతి 15 రోజులకు దేవుడు మా ద్వారా విడదలచేసే క్రైస్తవనాడు పేపరు ప్రభువును ఘనంగా ప్రకటిస్తుందన్నది నిజం. మమ్మల్ని వెనుకగా ఎవరేమనుకున్నా.. దేవుని ఎదుట మేము యధార్థంగా ఉండేందుకు మావంతు ప్రయత్నం మేము చేస్తాం. అందుకనుగుణంగానే సువార్త ప్రచురిస్తూ.. ప్రకటిస్తూ సహోదరుల మధ్య ఐక్యతనే కోరుతాము. సహోదరుల మధ్య ఐక్యత చెడి విభేధాలు వచ్చినప్పుడు గాని మరింకేవిధంగానైనా గొడవలు ముదిరినప్పుడు గాని మాకు ఇవ్వబడిన ప్రతి అవకాశాన్ని సమాధాన పర్చుటకే సద్వినియోగం చేసుకొంటూ వారిలో ఐక్యత కొరకు మా ప్రయత్నం మేము చేస్తాం. తద్వారానే అసమాధానంగా ఉన్న సహోదరుల మధ్య సమాధానమొస్తుందన్నది బాగుగా ఎరిగిన వారము. ఐక్యత రావాలంటే వాక్యం ఎరుగుతుండాలి. వాక్యమును ఎరుగకపోవుట ధ్యానించక పోవుటయే ఐక్యత లోపించుటకు కారణమన్నది అందరూ గుర్తించాలన్న విషయాని మరోమారు తెలియజేస్తూ... క్రైస్తవనాడు ఆశీర్వాదానికి ఇదో కారణమని వినమ్రంగా ప్రకటిస్తూ...

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU** ON LINE A/C Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 74

**బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట**



– వై.ఎల్. రవిరాజు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

'మనిషి' సృష్టిలో గొప్పవాడు అనుటలో ఎటువంటి సందేహం లేదు. దేన్నైనా సాధించగలడన్న నమ్మకం, శాసించే ధైర్యం, అసాధ్యాలను సుసాధ్యం చేసే విజ్ఞానశాలి! ఎనలేని ఆత్మవిశ్వాసం, అపజయాలు ఎదురైనా వాటిని పాఠాలుగా తీర్చిదిద్దుకొని విజయాల వైపుగా పయనించే నేర్పరి. మన ప్రస్తుత నివాసమైన భూమిని సహితం వదిలి ఇతర గ్రహాలపై జీవనం సాగించాలన్న 'ఆశ' కలిగి యుండుట మనిషికి మాత్రమే సొంతం. పైన చెప్పబడినవన్నీ ఒకానొక దశలో దూరమౌతాయెమోగాని 'ఆశ' అనేది మాత్రం మనిషి జీవితానికి ఎన్నటికి దూరం కాదు. ఎందుకంటే ఆ ఆశనుబట్టే మనిషి ఎన్నో అవిష్కరణలకు తెరతీసాడు.. కనుగొన్నాడు, కనుగొంటూనే ఉంటాడు. ఆ ఆశ ఎంతవరకు తీసుకెళ్ళిందంటే 'ఈ భూమి అంతమైపోతే అందరూ కలిసి వేరే గ్రహాలలో నివాసం ఉండొచ్చు' అన్న ఆలోచన వరకు తీసుకెళ్ళింది. అంతటితో ఆగక ధనవంతులైన అనేకులకు చంద్రుడిపై ఫ్లాట్లను అమ్మిన ఘనత కూడా మనిషికే దక్కింది. మనిషి బ్రతుకు దినాలను పెంచే ఔషదాన్ని కనుగొనుటకు ప్రయాసపడుతూనే ఉన్నాడు. అందుకు పురిగొల్పుతూ అట్టివారికి సహకరించేవారూ లేకపోలేదు. దీన్ని 'ఆశ' అందామా? లేక 'అత్యాశ' అందామా?మీరూ చెప్పాలి. సైకిలు కలిగిన వాడు స్కూటర్ కలిగి ఉంటే బాగున్ననుకొనుట సహజం. అది సమంజసం కూడా! సైకిలు కూడా లేనివాడు విమానం ఉంటే ఎంత బాగున్ననుకొనుట సమాంజసమా? ఆలోచించాలి. ఆశకు అత్యాశకు మధ్యనున్న తేడాలు గమనిస్తుంటే ఇలానే ఉంటాయి. ఇప్పుడు మనలో అనేకుల పరిస్థితి కూడా ఇలానే ఉందనుట ఎంతైనా నమ్మదగిందే. జీవించేందుకు గాలి అత్యవసరమన్నది మనకు తెలుసు. వాతావరణమున్న భూమ్మీదే అనేకులు అనేక రోగాలతో అవస్థలు పడుతూ హాస్పటల్స్‌లో గాలిని కొనుకుంటున్నారన్నదీ మనమెరిగిందే. ఇక గాలే లేనిచోట అనగా వాతావరణం ఏమాత్రం లేని చంద్రమండలం మీద ఇంకెలా బ్రతుకగలరు. సరే వారి వాదనే ఒకసారి స్వీకరిద్దాం. భూమి అంతమైపోయింది. ఏదో విధంగా ఆక్సిజన్‌ను సిద్ధపరచి చంద్రమండలం మీద జీవించారనుకుందాం. ఎంత కాలం బ్రతుకగలరని ఆలోచిస్తే... ఆ ఆక్సిజన్ ఉన్నంత వరకు మాత్రమే. ఒకవేళ మనవాళ్ళు మేధావులు కదా ఆక్సిజన్నే (గాలినే) తయారు చేసేసారనుకోండి. కొంతకాలం జీవించవచ్చు గాక. ఆక్సిజన్‌ను తయారు చేయాలన్నా, నిల్వ చేయాలన్నా మిషనరీలు ఉండాలిగా. వాటికి ఇంధనం? వాటి నిర్వహణ అక్కడ సాధ్యమా? ఒకవేళ సాధ్యమైందనుకోండి! భూమితోపాటే చంద్రుడు నాశనమవడా? విశ్వమంతా ఓ క్రమంలో తిరుగుట మనం చూస్తున్నాం. కాబట్టి నశించినప్పుడు మొత్తం విశ్వం నశిస్తుందన్నదీ శాస్త్రవేత్తల మాట. చంద్రునిపై నివాసమేర్పరుచుకోవాలనుకుంటున్న వారికి ఆ మాత్రం ఆలోచన లేకుండుట శోచనీయం. అట్టి ఆలోచనలున్నవారు చంద్రునితోనే అంతమై పోతారా? లేక ఇంకో గ్రహానికి మకాం మారుస్తారా? మార్చినా ఆ గ్రహం కూడా ఉంటుందా? ఇలా గ్రహం నుండి గ్రహానికి వెళ్తూ విశ్వం అంచు కనుగొంటారేమో అని అనుకుంటున్నారా అది అసాధ్యం. ఎందుకంటే

**★ నా (దేవుని) కుడి చెయ్యి ఆకాశవైశాల్యములను వ్యాపింపజేసెను.**

దేవుడు ఆకాశవైశల్యాన్ని వ్యాపిస్తే... దేవుని ఉనికినే కనుగొనని వారు ఆకాశపు అంచునేం కనుగొనగలరు? ఆలోచించాలి!

**★ భూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు.**

దేవుడు మనకిచ్చిన భూమిని విడిచి గ్రహం నుండి గ్రహానికి ప్రయాణించే ప్రయత్నాలతో దేవునికి దూరమైయ్యేకన్నా భూమ్మీదే ఆయన చెంతకు చేరుట మంచిది గదా. దేవునిచెంత ఉంటే మనకు విమానాలక్కర్లేదు. ఉన్న బ్రతుకులోనే ఎంతో శాంతిని, సంతోషాన్ని మనకిస్తారు.ఏమంటారు?!

**వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.**

# క్రైస్తవనాడు ...

**చేసేది.. చెప్పేది..**

❍ మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో ప్రకటిస్తుంది. ❍ సహోదరులలో ఐక్యతను కోరుతుంది. అందుకు అందరికీ వాక్యావగాహన తప్పనిసరంటుంది. వాక్యమైన యేసుక్రీస్తుని ఎరిగినవారే బలంగా, ఘనంగా, సేవ చేయగలరంటుంది. ❍ సేవకుడే కాదు గాని, కుటుంబం యావత్తూ వాక్యావగాహన గలవారై ఉండాలంటుంది. ❍ ఈ లోకంలో కేవలం బ్రతుకు తెరువుకే బైబిలు కారాదు. అనేకులను దేవునిలో బ్రతికించడానికే బైబిలని కరాఖండిగా చెబుతుంది. ❍ క్రీస్తు పేరున ఆస్తులు కూర్చుకొంటూ 'పోయే' వారిగా ఉండరాదు. అనేక ఆత్మలను దేవునికొరకు సిద్ధపర్చాలంటుంది. ❍ ఎవరికి వారే 'వరాలున్న' వారిగా ప్రకటించుకోక, అందరికీ అన్నీ అనుగ్రహించే పరలోకపు తండ్రియైన దేవునిని, ఆయన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును మాత్రమే ప్రకటించాలంటుంది. ❍ తండ్రి తన బిడ్డలందరి మాటలను ఎలా వినాలనుకుంటాడో.... అలాగే తండ్రియైన దేవుడు లోకంలో పుట్టిన, పుట్టబోవు వారందరి స్వరాలను వినాలనుకుంటారు. కాబట్టి అందరూ ఆయనతో సంభాషించాలి. ఆయన్ను కీర్తించాలి. ఆయన్ను మాత్రమే ఘనపర్చాలంటుంది. ❍ ఇత్యాది విషయాలను ప్రకటిస్తూ.. లేఖనాల ప్రకారం క్రమపర్చు రచనలతో క్రైస్తవనాడు ముమ్ముందు కెళ్తుంది. అందుకు దేవుడే సహాయకుడు. ఆయన కుమారుడైన యేసుక్రీస్తువారే అంతము వరకు మమ్మును స్థిరపరచువారు. అందులో మీరందరూ భాగస్వామ్యులవాలని నా అభిలాష... ఆకాంక్ష.

కుటుంబం యావత్తూ 'సేవలో' ఇష్టపడుతూ, 'లోకంలో' కష్టపడుతూ, నిరంతరం వాక్యావగాహన చేసుకొంటూ తద్వారా క్రీస్తును ప్రకటిస్తున్నాం. క్రైస్తవనాడు మరింత విస్తరించేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో క్రైస్తవనాడును గురించియే గాక సహకరిస్తున్న మినిస్ట్రీలను, పాఠకుల కుటుంబాలను సహితం గుర్తుంచుకోవాలని సవినయంగా కోరుతున్నాం.

– ఎడిటర్

# తండ్రికి ఇష్టమైన కార్యము



**రెవ.డా. ఎం. ఎ. పాల్**

**"అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక!" - యేసుక్రీస్తు**

ఇహలోక ఆశలను తీర్చుకోవాలని తీవ్రమైన వాంఛకంటే ఆత్మ సంబంధమైన నిత్యత్వమును గూర్చిన హృదయవాంఛ దైవచిత్తమును నెరవేర్చును. అంతేకాక దేవుని సంఘమునకు క్షేమాభివృద్ధిని కలుగజేయును. కాబట్టి నీవు ఈ లోకంలో చేసే ప్రతివిధమైన కార్యం నిత్యత్వంలో ప్రతిధ్వనిస్తుంది. యేసుక్రీస్తు ప్రభువు దేవుని చిత్తమును నెరవేర్చుటకు మాత్రమే తన భౌతిక జీవితమును కొనసాగించి యున్నాడు. **" నా దేవా, నీ చిత్తం నెరవేర్చుట నాకు సంతోషము" కీర్తనలు 40:8.**

యేసు " ఆయన (తండ్రికి) ఇష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును కనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని'' చెప్పెను. తండ్రి ఏమి మాట్లాడుచున్నాడో కుమారుడు కూడా అవే మాట్లాడియున్నాడు. తండ్రి ఏమి చేయుట చూచుచున్నాడో, కుమారుడు కూడా అదే చేసి యున్నాడు. యేసుక్రీస్తు ప్రభువు ఎల్లప్పుడూ తండ్రి సన్నిధికి వెళ్లి ప్రార్థన చేసి ఆయన హృదయమును, ఆయన ఆశయాలను, తెలుసుకొని కేవలం తండ్రి చిత్తప్రకారం చేయుటకే జీవించియున్నాడు. ఆహారం కంటే దేవుని చిత్తమే ప్రాముఖ్యమని యేసుక్రీస్తు ప్రభువు ఉద్ఘాటించియున్నాడు. యేసు వారిని (శిష్యులను) చూచి - **"నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకు ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది" అని యోహాను 4:34**లో సెలవిచ్చియున్నాడు. యేసుక్రీస్తు ప్రభువును వెంట ఉండి వెంబడించుచున్న శిష్యులు ఆయనను గూర్చి దేవుని యింటిని గూర్చిన ఆసక్తి ఆయనను భక్షించుచున్నదని సాక్షమిచ్చియున్నాడు. ఆయన శిష్యులు - నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించునని వ్రాయబడినట్లు జ్ఞాపకం చేసికొనిరి. **యోహాను 2:17.**

యేసుక్రీస్తు ప్రభువు ఆత్మ, ప్రాణ, శరీర విషయములలో ముమ్మాటికి తండ్రిని ప్రతిబింబించి యున్నాడు. నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు. తండ్రియందు నేనును, నాయందు తండ్రియు యున్నాము. తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు అని ఫిలిప్పుతో స్పష్టంగా, ధైర్యంగా చెప్పగలిగారు. నన్ను పంపినవాని చిత్తప్రకారము చేయగోరుదును గాని, నా యిష్టప్రకారము చేయగోరను. ఇది యేసుక్రీస్తు యొక్క సాక్ష్యము. ఆయన రక్షించిన బిడ్డలముగా మనము కూడా మన సొంత ఆశలు నెరవేర్చుటకు జీవించకూడదు. ప్రతి విషయములోను ప్రతి సందర్భములోను దేవుని చిత్తమును గ్రహించుకొని ఆ ప్రకారము జీవించబద్ధులమై యున్నాము. అపోస్తలుడైన పౌలు ఈ సత్యమును బాగుగా గ్రహించి, ఈ విధముగా తెలియజేసి యున్నాడు. "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరం ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇది యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారం, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలగునవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యము స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను'' **(గలతీ 5:16-21).**

"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేసియున్నారు'' **(గలతీ 5:24).**

అంతేగాక "శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను (నశించిపోయే) పంట కోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును'' అని గలతీ సంఘమునకు హెచ్చరిక చేయుచున్నాడు **(గలతీ 6:8).**

దేవుని చిత్తమును కేవలము ప్రార్థన ద్వారాను, పరిశుద్ధ దైవలేఖనములను క్రమపద్ధతిలో అనుదిన పఠనము చేయుటవలనను తెలిసికొనగలము. పరిశుద్ధాత్మ సహాయం లేనిదే మనము దేవుని హృదయవాంఛలను నెరవేర్చలేము. దావీదునుగూర్చి ప్రభువు - నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు నా ఇష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశ్యములన్నియు నెరవేర్చునని సాక్ష్యమిచ్చినట్లు మనలను గూర్చి కూడా సాక్ష్యమియ్యగలడా? దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందునిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తము ఏమిటో గ్రహించుకొనుడి. ఆత్మపూర్ణులై యుండుడి. ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి. ఎడతెగక ప్రార్థన చేయుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక పరిశుద్ధతయందును, ఘనతయందును తనతన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము. పరిశుద్ధులగుటకే దేవుడుమనలను పిలచెను గాని, అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. ఈ విషయములను ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు. క్రీస్తు శరీరమునందు శ్రమపడెను గనుక మీరును అట్టిమనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీరవిషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలమందు ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక దేవునికి ఇష్టానుసారముగా నడచుకొనునట్లు పాపముతో జోలి ఇకనేమియు లేకయుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితోకూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు (దేవునికియ్యవలసిన స్థానమును మనుష్యులకు గాని, డబ్బుకి గాని, వస్తువులకు గాని ఇచ్చుటయే ఆత్మసంబంధమైన విగ్రహారాధన) మొదలైనవాటియందు నడచుకొనుచు, అన్యజనుల ఇష్టం నెరవేర్చు చుండుటకు గతించిన కాలమే చాలును. మనలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మన అవయవములలో పోరాడు మన భోగేచ్ఛలనుండియే గదా! మనం మేలు ఆశించుచున్నాముగాని మనకు దొరకుటలేదు. మన భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో దేవునిని ప్రార్థించినట్లయితే మనకేమియు దొరుకదు. మనలో జారత్వమేగాని, ఏ విధమైన అపవిత్రతయేగాని, లోభత్వమేగాని (పిసినితనం) వీటిపేరైననూ ఎత్తకూడదు. ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతవచనమే మనము పలుకవలెను గాని, బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్ఛరింపకూడదు. ఇవి మనకు తగదు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైనను, లోభియైనను, క్రీస్తుయొక్కయు, దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మనకు నిశ్చయముగా తెలుసు. మనము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నాము. మనము మన సొత్తుకాదు. విలువపెట్టి కొనబడిన వారము. గనుక మన ఆత్మ ప్రాణదేహములతో ఆయనను మహిమపరచ బద్ధులమైయున్నాము. కనుక ఈలోక ఆశలను నెరవేర్చుటలో శాపము, నష్టము, బాధ కలుగుటతప్ప మరియే ప్రయోజనము లేదు. మనము లోకమునకు, లోకమునకు మనము సిలువవేయబడాలి. ప్రతిదినము మనలను పరీక్షించుకొనుచు, మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకై కాక, క్రీస్తుదాసులమని ఎరిగి దేవుని చిత్తమును మన:పూర్వకముగా జరిగించుచు మనుష్యులకు చేసినట్లుకాక, ప్రభువునకు చేసినట్లే ఇష్టపూర్వకముగా సేవ చేయాలి. వాక్యము చెప్పినట్లు అన్నియు చేయదగినవి కావు అన్న సత్యమును మాటిమాటికి జ్ఞాపకము చేసికోవాలి. అప్పుడు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును. యేసుప్రభువువలె నా ఇష్టము కాదు. నీ చిత్తమే సిద్ధించును గాక అని చెప్పగలవారమై యుండవలెను.

**_లోకోక్తి_ : రాత్రిపూట సూర్యుడు కనిపించలేదంటూ ఏడుస్తూ కూర్చుంటే కంట ఉబికే నీరు వల్ల చివరకు నక్షత్రాలు కూడా కనిపించవు. - రవీంద్రనాథ్ ఠాగూర్**

*Greetings to you all in Lord Jesus Christ Name*

I Rev. S. Victor Issac Pastor united English Worship. Simms Platinum Baptist Church. Congratulate Christavanaadu Christian Fortnightly on the Success of Its Great 4th Anniversary. And especially we have to prise God's for the Chief Editor and his worthful work. Which he is doing for the expantion of Lord's Kingdom. And for the glory of Christ. Me and my Church were happy on this unique occation we regard all our Greetings to Mr. Y. Kanaka Raju garu. Who is the person making all his toil in to the Process of Christavanaadu success. May God Bless you all.

Your's in his Service
Rev. **S.Victor Issac**
Pastor : United English Worship
**Simms Platinum Baptist Church, Vizianagaram**

**5వ సంవత్సరంలో ప్రవేశించిన క్రైస్తవనాడు కు**
**మా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు**

*Rokkam Raju*
**SHARON SERVICES**
**REPUTED CHRISTIAN DESIGNERS & PRINTERS**
**HYDERABAD**
**CALL : 9247859435, 9705211609**

ఇప్పుడు వెబ్‌సైట్‌లో...
క్రైస్తవనాడు www.christavanaadu.com



## చాకిరేవు



-ఎడిటర్

# వ్యక్తి ఆరాధన

నేడు అనేక సంఘాల్లోను, విశ్వాసుల్లోను తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును ఆరాధించువారు తగ్గుతున్నట్లు చూడగలం. అలా అన్నందుకు కోపగించకండి. ఆ మాట సత్యదూరం కాదు. తమను నడిపే కాపర్లు లేక సువార్తికులు పేరేదైతేనేం వారిని ఆరాధించువారే ఎక్కువై పోతున్నారు. దేవునిని, యేసును ఎవరేమని విమర్శించినా వీరు పెద్దగా చలించరు. అదే వారిని నడిపే నాయకున్ని ఏమైనా అన్నారో ఇక అంతే సంగతులు! అన్న వారిపై అంతెత్తున లేస్తారు. అందులో నిజమెంత అన్న ఆలోచన కూడా రాదు వీరికి. వీరి హృదయం నిండా ఆయా నాయకులు, కాపర్లే నిండి ఉంటారన్నది సత్యదూరం కాదు. అందువల్ల అట్టివారి హృదయాల్లో ఇక యేసుకు చోటెక్కడ? ఆలోచించాలి! పోనీ వీరి నాయకులేమైనా వీరిని బ్రతుకునంత కాలం వీరిని కాపాడగలరా? నడపగలరా? అలా నడపాలంటే వారు, వీరూ బ్రతుకుండాలిగా?! మరణం వరకు అలా వారు కలిసి జీవించుట అసాధ్యం! అదే మన సాంగత్యం జీవం గల దేవునితోనైతే.. ఆలోచించండి! దేవుడు ఎప్పుడూ అందర్నీ కాపాడగలరు కదా. మనం జీవింతం ముగిసేవరకు ఆయన కాపాడగలరు. మరణాంతరం కూడా ఆయన మన ఆత్మను రక్షించగలరన్న లేఖనాలే మనకెంతో ఆదరణ.. కాదంటారా? ఆలోచించండి. ఎంత గొప్పవారైనా మనల్ని ఈ లోకాన నడిపే వారు ఒకర్ని ఒకరు ఎడబాయక తప్పదు. దేవుడెన్నడు ఎడబాయడు.లోకాన నేడు అనేకులు ఆరాధించే వారి నాయకులు లేక కాపర్ల దగ్గరే కడవరకూ వారు ఉండగలరన్న గ్యారంటీ కూడా లేదు. ఏ మాత్రం తేడా వచ్చినా వారి మధ్యన విభేధాలు వచ్చి వీడుట ఖాయం. నాయకత్వ మార్పు అప్పుడు తప్పదు. ఈ లోకాన ఎలా ఉన్నా, ఎవరి చెంత ఉన్నా బైబిల్లో గల లేఖనాలను ఎరుగుతూ అందరూ బలపడాల్సిందే. 'తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు వారే మన హృదయంలో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండాలి'. మీలో అనేకులు ఇప్పటికే అటువంటి వ్యక్తి ఆరాధనల్లో కొట్టుమిట్టాడుతుండవచ్చు. మీరట్టివారైతే దయచేసి అట్టి వ్యక్తి ఆరాధనను వీడండి. దేవుని శక్తినే ఆశ్రయించండి. అపుడు చూడండి ఈ లోకంలో మీ బ్రతుకులెంత విస్తరింపబడతాయో. స్వతంత్రులై దేవుని దయతో బహుగా విస్తరింపబడాలంటే.. మీరు సొంతంగా సేవలో ఫలిచాలంటే.. లేక లోకంలో ఫలించాలన్నా తగు సహాయం దేవుడే చేయగలరు. గమనించి వ్యక్తులపై అభిమానం చూపండి. దురభిమానం కూడదని తెలుసుకోండి. సద్విమర్శలు చేయువారిని బట్టి సరిచేసుకోండి. మరోసారి చెప్తున్నా.. మీ నాయకులపై అభిమానం పెంచుకుంటే పర్వాలేదు. ఆ అభిమానంతో మీ బ్రతుకులను క్రీస్తుకు దూరం చేసుకోకండి సుమా! ఒకవేళ ఆ నాయకులు మిమ్మల్ని దూరం పెడితే లేక ఆ నాయకులు చనిపోతే... మీ పరిస్థితేంటి? ఒకసారి ఆలోచించండి. ఎల్లప్పుడూ జీవించే దేవునినే మీ హృదయంలోనూ, ఆలోచనల్లోనూ, ఆచరణలోనూ ఉంచుకోండి. వ్యక్తుల్ని ఆరాధించువారు దేవునిలో రాను రాను ఎదుగుదలనుకోల్పోతారు. తుదకు భ్రష్టులైపోయేందుకూ ఆస్కారముందని గ్రహించండి. మీరలా ఉంటే ఇప్పటి నుండైనా మారండి. మార్పు దేవుని కిష్టం. అట్టి వారిని తదుపరి దినాల్లో బహుగా ఫలించునట్లు దేవుడు చేయ సమర్థుడు. అట్టి దేవున్నే మనం అనుదినం బైబిలు ద్వారా ఎరుగుతున్నాం. ఎరిగిన దేవున్ని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు వారిని కలిగుండాలి. ఆ విషయం మన బ్రతుకుల్లో ఇతరులకు స్పష్టంగా కన్పడాలి.

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

# క్రైస్తవనాడు విజయ కారణాలు....

❑ క్రైస్తవనాడు వాక్యాన్ని నేర్పుతుంది ❑ నేర్పేముందే ఆ వాక్యాన్ని ఆచరిస్తుంది ❑ ఇంతకు ముందెవ్వరు చెప్పని సంగతులను అనేకం చెబుతుంది ❑ తప్పుబోధకులెంతటి వారైనాసరే ఖాతరుచెయ్యక ఖండిస్తుంది ❑ సరియైన బోధంటే ఎంటో పాఠకులకు వివరిస్తుంది ❑ ప్రభువైన యేసుని అనేక నామములతో వర్ణించుట, ఎడిటోరియల్, చాకిరేవు, దేవుని జ్ఞానము చెప్పినదేమనగా శీర్షికలు ఎడిటర్ కలం నుంచి, దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం శీర్షిక ఎడిటర్ పెద్దకుమారుని కలం నుంచి వివరించబడతున్నాయి. ఇవన్నీ బైబిల్లోగల 'దేవుని మనస్సును' చదువరులకు ప్రస్ఫుటీకరిస్తాయన్నది క్రైస్తవనాడును చదివిన వారికి తక్షణం కలిగే అభిప్రాయాలు.

❑ ఎడిటర్ కుటుంబం యావత్తూ ఈ ఘనమైన పరిచర్యలో జతపనివారలే .

❑ దేవునిలో మా యధార్థతను, జీవనంలో నిజాయితీని, ఎవరికీ తలవంచని తత్వాని, లోకంలో నిర్భయ జీవితాన్ని అనుదినం మాలో పెంపొందింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము'.

❑ క్రీస్తునెరుగని కుటుంబం నుంచి వచ్చినా... క్రీస్తునెరిగిన ఈ 12ఏండ్ల జీవితం నాలో మరింత మార్పుకు కారణమైందని ఎందరో నా పూర్వస్నేహితుల సాక్ష్యాలు నన్ను కన్నీళ్ల పర్యంతం చేస్తుంటాయి. ❑ 'ఇదీ నా జీవితం... నా భార్య బిడ్డల జీవితాలు' అని ఎలుగెత్తి చాట గల సత్తాని ఆధిక్యతను ఇచ్చిన మన ప్రభువైన యేసుక్రీస్తు వారికి మేమెల్లప్పడు కృతజ్ఞులమే.

❑ ఎవరైనా...ఎప్పడైనా 'వచ్చి చూడుడి' అనగల సాక్ష్యాన్ని దినదినం మాలో పెంపొందింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము'.

....ఇలా అనేక సాక్ష్యాలతో, మోసాలు లేని జీవితాలతో మా కుటుంబాన్ని మహిమ నుండి అధిక మహిమకు మార్పు చెందిస్తున్న మన ప్రభువైన యేసుక్రీస్తు మన తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం.

మా ఇట్టి జీవితానికి కారణం... మా హృదయాల్లో దేవుని వాక్యాన్ని అనుదినం ఎరుగుతూ నింపుకొనుటయేనన్నది నేనిస్తున్న సాక్ష్యం. దేవుని వాక్యాసక్తి ఎవరినైనా ఎలా మారుస్తుందోనన్న దానికి మా కుటుంబమూ ఓ ఉదాహరణే. కాబట్టి వాక్యాన్ని నేర్చుకొంటే ఏమొస్తుంది? అన్న అనుమానం మీలో రానీయకండి.

**★ అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను అతడు నా నామము (వాక్యము) నెరిగినవాడు గనుక నేనతని ఘనపరచెదను. అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను. శ్రమలో నేనతనికి తోడైయుండెదను. అతని విడిపించి అతని గొప్పచేసెదను దీర్ఘాయువుచేత అతనిని తృప్తిపరచెదను. నా రక్షణ అతనికి చూపించెదను.**

పై లేఖనం దేవుడు మనయెడలను నెరవేరుస్తారు. ఆయన మాట తప్పని వారు. కాబట్టే క్రైస్తవనాడు వాక్యాన్ని నేర్చుకుంటుంది... నేర్పుతుంది. వాక్యాసక్తి గల ప్రతి వారూ క్రైస్తవనాడును ఇష్టపతారు.

మన ప్రభువైన యేసుక్రీస్తు మనకు వాక్యాన్ని ఇచ్చారని లేఖనం చెబుతుంది. మీరెంత ఎరిగారు?

# క్రైస్తవనాయకుల ముసుగులో అనేక విధాల దోపిడీ!

❑ ప్రముఖరాజకీయ నాయకులతో ఫోటోలు ❑ మీ గురించే మా పోరాటాలు ❑ మా పోరాటకమిటీ మీ సంస్థలకు దన్నుగా ఉంటుంది. ❑ మీ స్థలాలు, చర్చిల గొడవలు మేం తీరుస్తాం. ❑ మాకు ఫలానా నాయకుడు లేక నాయకురాలు అండ.

మొదలగు అనేక రకాల భరోసాలిస్తూ అమాయకులను, అత్యాశగల క్రైస్తవులనూ దోచేస్తున్న దోపిడీదారులపై క్రైస్తవనాడు కథనాలు! (రాష్ట్రమంతా ఇలాంటి దోపిడీదారులున్నట్లు సమాచారం. రాజధానిలో అధికంగా ఉన్నారని తెలుస్తోంది. క్రైస్తవనాడు వారిపై దృష్టి సారించింది. వీలును బట్టి వివరించ సంకల్పించాం! చదివి అట్టివారి బారిన పడకండి. అనేకులను పడనివ్వకండి. మీరట్టి మోసగాళ్ళ బారిన పడరాదన్నదే క్రైస్తవనాడు కోరిక. అందుకే మా వివరణలు. అలాంటి దోపిడీదారులకు బైబిల్లో అసలు వాక్యావగాహనే ఉండదు. బైబిల్లో దేవుడు ఏం చెప్పారో వీరికి అసలు తెలియదు. అది వీరికి అక్కరే లేదు. వీరికి కావాల్సిందంతా ధన సంపాదనే. పేరుకే ఆయా నాయకులకు ఆఫీసులు. అందు హంగామానే తప్ప మరేమీ ఉండదన్నది అనేకుల అనుమానం. ప్రతి వారి సందేహాలకు చెక్ పెట్టాలన్న 'క్రైస్తవనాడు'కు మీ వివరణలు ఇవ్వండి. ఇప్పటికే ఎవరైనా అలా మోసపోతే మాకు వెంటనే తెలియజేయండి. వాటిని ప్రచురించి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్తాం. రండి! క్రైస్తవనాడు సంకల్పానికి చేయూత నివ్వండి. మోసగాళ్ల బారిన ఇకపై ఎవ్వరూ పడకుండేట్లు చూద్దాం.

-ఎడిటర్

## బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

*ప్రశ్న :* బైబిల్లో మొదటి ఐదు కాండములు మోషే వ్రాసాడని చెప్తారు. అదే నిజమైతే ఆయన మరణాన్ని, సమాధి సంగతిని ఆయనెలా వ్రాయగలడు? చనిపోయినవాడు చనిపోయిన తర్వాత సంగతులను వ్రాయలేడుకదా? మరి అవి ద్వితియోపదేశకాండంలో ఉన్నాయిగా? ఇదెలా సాధ్యం?

*జవాబు:* ఈ ప్రశ్నకూడా బైబిలుపై సరిగా అవగాహన లేని వారికే వస్తుంది. మొదటి ఐదు కాండములను పూర్తిగా మోషే వ్రాసినట్లు బైబిల్లో ఎక్కడా లేదు. బైబిల్లో కొన్నింటికి వ్రాసిన వారి పేర్లతో ఉన్నాయి. మొదటి ఐదుకాండములకు మోషే వ్రాసిన ఆదికాండము, నిర్గమ, లేవీయ, సంఖ్యా, ద్వితీయోపదేశకాండములని వ్రాయబడలేదు. మోషే ఏమేం వ్రాసాడో కూడా బైబిల్లో అక్కడక్కడ దేవుడు తెలిపారు. అవి గమనించి చదువుకోవాలి. కాబట్టి మోషే మరణాంతర సంగతులను ఆ తరమువారిచే దేవుడు వ్రాయించారన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. దేవుడు తన పిల్లలమైన మనకోసం ఆయా కాలాల్లో ఆయన ఏర్పాటు చేసుకున్నవారిచే వ్రాయించారు. తన్ను ఎరుగుటకు వాటిని మన కోసం భద్రపరచారు. వాటి సంకలనమే నేడు బైబిలుగా మన చేతుల్లో ఉంది. అందునుబట్టి దేవుని ప్రేమ ఎట్టిదో తెలుసుకోగలుగుతున్నాం. 'దేవునికి స్తోత్రం'.

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు www.christavanaadu.com

టిప్స్ : ❊ గుడ్డు ఉడికించేటప్పుడు గుండ్రంగా ఉన్న వైపు పిన్నుతో సన్నని రంధ్రం చేస్తే ఉడికేటప్పుడు పెంకు పగిలిపోదు.

❊ ఆకు కూరలు నిల్వ ఉండాలంటే న్యూస్ పేపర్‌లో చుట్టి రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి.

# సిద్ధాంతాలతో రాద్ధాంతాలు!

**(క్రైస్తవులు ఇది చదివి ఆచరిస్తూ ఇతరులకు ప్రకటించాలి. అలా ఆచరణలో కనపరచి ప్రకటిస్తేనే ఇతరులు నమ్మేందుకు ఆస్కారముంది! గ్రహించండి.)**

**దేవుడు- నన్ను ప్రేమించువారిని ఆస్థికర్తలనుగా చేసి వారి నిధులను నింపుదును (సామె. 8:21)** అని సెలవిస్తుండగా మానవులు దేవునిని ప్రేమించుట, దేవునిపై ఆధారపడుట మరచి తమ స్వబుద్ధిని, బలమును ప్రేమించి వాటినే ఆధారము చేసుకొని శ్రమలు, కీడులు తెచ్చుకుంటున్నారని వింటుంటాం. అనగా ఈ ప్రపంచములో అత్యధిక శాతంవారు దేవున్ని ధనముగా భావించక, ధనాన్నే దైవముగా భావించుటవల్ల కీడులు తప్పించుకొనక తెప్పించుకుంటున్నారు (కీర్త 52:7). బ్రతకడానికి సంపాదించాలి గానీ సంపాదనే బ్రతుకు కాకూడదని ఎరగాలి. సంపాదనే బ్రతుకనుకుంటే తుదకు అది చేయరాని కార్యములు చేయుటకు అక్రమ మార్గములోనికి నడిపించి మనస్సును నెమ్మది లేకుండా చేయుట ఖాయం. తద్వారా మానసిక క్షోభకు, శిక్షకు గురిచేయును. ధనము సంపాదించుటకు హత్యలు, బ్యాంకులు ఇళ్ళల్లో దోపిడీలు, దొంగతనాలు, ఉద్యోగాల్లో లంచగొండితనము, అక్రమ వ్యాపారాలు, స్మగ్లింగ్స్ చేస్తూ పట్టుబడి ఖైదీలుగా అవమాన భారముతో కృంగిపోతున్నవారెందర్నో చూస్తుంటాం. లేక వారి గురించి వింటుంటాం. ఈ అవమానము తట్టుకోలేక ఆత్మ హత్యలు చేసుకొంటున్నవారూ కలరు. పోలీసులబారినుండి తప్పించుకోబోయి ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోవుట చూడగలం. ఇలా అక్రమ మార్గాన ధనవంతులగులకు ఆతురతపడేవారు ఎప్పటికైనా శిక్ష పొందక మానరు. (సామె. 28:20)

ఈ ఆతృత వారికి బి.పి, గుండెపోటు మొదలగు అనేక వ్యాధులకు కారణమై తుదకు వారు మరణానికి చేరువయ్యేందుకు ఆస్కారముంది. గనుక **ధనాపేక్ష సమస్త కీడులకు మూలము (1 తిమో. 6:10)**

కొందరు ధనమువలన గర్వము, గర్వమువలన దేవుని భయము లేక, దేవుని భయము లేనందున శత్రు భయము కలిగి మనస్సుకు నెమ్మది లేకుండా జీవిస్తున్నారు. (సామె. 15:16)

*(వచ్చే సంచికలో...)*



**డి. సోలోమోన్ రాజు, విశాఖ**



శుభాకాంక్షలు

5వ సంవత్సరంలో ప్రవేశించిన క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రికకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు

రెవ. పి. పీటర్, మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్, గాజువాక.

# ఇశ్రాయేలు -దైవాశీర్వాదం



**బ్రదర్ జె. ఫిలిప్**

**అయితే యాకోబూ, నిన్ను సృజించిన వాడగు యెహోవా.. ఇశ్రాయేలూ, నిన్ను నిర్మించినవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు.**

**-నేను నిన్ను విమోచించియున్నాను. భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను, నీవు నా సొత్తు. - యెషయా 43:1**

క్రీస్తును నశియించుచున్న మన ఆత్మకు రక్షకునిగా అంగీకరించిన తరువాత మాత్రమే ఆయన సొత్తు కాగలము. అప్పుడు దేవుని గృహములో సదాకాలము ఆనందముతో జీవించగలము. యాకోబు తన తండ్రి యింటనుండి పారిపోవుటకు గల కారణమేమి? తన అన్నయగు ఏశావును మోసగించుటయేగదా! అవును, యాకోబు రెండు మారులు ఏశావును మోసపుచ్చెను. మొదటిగా జ్యేష్ఠత్వము, రెండవదిగా తండ్రి యొద్ద నుండి ఏశావుకు రావలసిన దీవెనలను కపటోపాయముతో యాకోబు తీసికొనిపోయెను. అన్నను, తండ్రిని మోసగించిన తరువాత అతడు ధైర్యముగా తండ్రియింట నివసించ లేకపోయెను. తన పేరుకు తగినట్లుగా సరిగానే అతడు ప్రవర్తించాడు. దైవగ్రంథం యాకోబు అను పేరుకు మోసగాడు అను అర్థాన్ని భోధిస్తుంది. అతడు తన తండ్రియింటనుండి పారిపోయాడు. అయితే పెనూయేలు అను స్థలమునకు అతడు చేరినప్పుడు దేవుడు అతని జీవితమును సరిచేయుట ప్రారంభించెను. అతడు హృదయములో నెమ్మది పొందెను, పగవాడగు తన అన్నతో సమాధానపడెను. నూతన జీవితమును సంపాందించుకొనెను. ఆ స్థలములోనే అతని పేరు 'ఇశ్రాయేలు'గా మార్చబడెను. అతడు ప్రార్థనలో దేవునితో పోరాడి ఆశీర్వాదము సంపాందించుకొనెను. ఇశ్రాయేలు అనగా దేవునితో పోరాడువాడు అని అర్థం. మనము ధైర్యముగా ఎప్పుడు జీవించగలం? మన ప్రవర్తన సరిగా నున్నప్పుడేగదా! దొంగతనము, వ్యభిచారము, మోసము, హృదయమందు రచించుకొను రహస్య ఆలోచనలు జరిగించుచూ ధైర్యముగా జీవించగలమా? లేదు, రహస్యమందు నుండి చూచుచున్న దేవుని యెదుట మనము సరిగా ప్రవర్తించినప్పుడు మాత్రమే భయమును విడిచిపెట్టి ధైర్యముగా జీవించగలం.

'యాకోబు' మోసగాడై తన తండ్రి యింటిని విడిచాడు. అతడు ఇశ్రాయేలుగా మారిన తరువాత మాత్రమే తిరిగి తండ్రి యింటికి రాగలిగాడు. దేవుడు యాకోబును మోసపు జీవితం నుండి విమోచించాడు. అతని పేరు మాత్రమే కాదు, అతడు జరిగించిన మోసములను ఒప్పించి, జీవితమును మార్చి 'ఆశీర్వదించెను'.

**అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విచిపెట్టువాడు కనికరము పొందును -సామెతలు 28:13**

యాకోబు 'మోసగాడన్న' అర్థాన్ని పేరులోనే గ్రహించాం. నేటి దినాలలో చాలా పనులలో మోసం ఉంటుంది కదా! మరి వాటిని జరిగిస్తున్న అందరి పేర్లు? ? ?... పేర్లు ఏవైనప్పటికి ప్రతివారు జరిగించు మోసం దేవునికి తెలుసు. జాగ్రత్త! చేసే ప్రతి పని దేవుని యెదుట సరిగా లేకపోయినట్లయితే, వాటిని ఒప్పుకొనుము. మనకు రక్షకుడాయనే. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు మనకు సహాయకుడు. పాపములను క్షమించి, విడుదలనిస్తాడు. అప్పుడే మనమాయన సొత్తుగా మారగలం. ఆయన యింట ధైర్యముగా జీవించగలం. అప్పుడాయన పిలిచే పేర్లు మనకు తగును. ఆ పేర్లు మనము ఆయనకు వారసులమని తెలియజేస్తాయి.

**తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. -యోహాను 1:12**

త్వరలో!

**క్రీస్తును ప్రకటించువారు పోలీస్ స్టేషన్లు, కోర్టులు, జైలులకెళ్ళొచ్చా..?! లేఖనాలనుకూలంగా.. వివరణలు**

క్రైస్తవనాడుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారికి మా హృయదపూర్వక కృతజ్ఞతలు. శుభాకాంక్షలు వీలున్నంత వరకు రాబోవు సంచికల్లోనూ ప్రకటించగలం. పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనలయందు ఎప్పటివలే గుర్తుంచుకొనగలరని విశ్వసిస్తూ.. మీ కోసం మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని తెలియజేస్తున్నాం. -క్రైస్తవనాడు

5వ సంవత్సరంలో అడుగిడిన క్రైస్తవనాడు కు మా హార్ధికాభినందనలు, శుభాకాంక్షలు

Nanajee CELL : 9885606097

NEW 0866-6626649


COLOURS DIGITAL SIGNS

Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards

Specialist in

Publicity Balloons Funny Costumer Inflatables

27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex, Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

(గత సంచిక తరువాయి...)

తప్పులు మానవులయొద్ద ఒప్పుకొనుట అనేక గొడవలకు దారితీస్తుంది! గమనించండి.

దేవుడు ఒకనియెడల ఒకరు చేసిన తప్పులను ఒప్పుకోమన్నారు. ఎందుకంటే నా యెడల తప్పుచేసిన వాని తప్పు నాకు తెలుస్తుంది. అలాగే ఎదుటి వాని యెడల నేను చేసిన తప్పు అతనికి తెలుస్తుంది. ఇద్దరికి తెలిసిందే కాబట్టి ఒకర్ని ఒకరు క్షమించుకోమని లేఖనం చెప్తుంది. అన్ని తప్పులు అందరి ఎదుట ఒప్పుకోంటే లోకం ఎంత అశాంతికి లోనవుతుందో దేవుడెరుగని వారు కారు. అందువల్ల వ్యక్తిగతంగా చేసిన తప్పులు వారే దేవుని ఎదుట ఒప్పుకోవాలన్నది గ్రహించండి. లేఖనాలను గ్రహిస్తూ తమ బ్రతుకుల్లో అన్వయించుకొంటూ జీవించు ప్రతివారు దేవుని కృపలో భద్రపరచబడుదురు. దినదినం వర్ధిల్లుదురు. లోకంలో తావెంత చిన్న వారైనా... ధన ధాన్య సంపదలెంత లేకున్నా వారు ప్రకాశిస్తారు. ఆ ప్రకాశం అందరికీ తేటతెల్లంగా తమ బ్రతుకుల్లో కన్పింప జేస్తారు. అట్టి వారు ఏ ప్రాంతంలోనున్నా వారి ప్రతిభ దశదిశలా వ్యాపిస్తుంది. క్రీస్తు యొక్క పరిమళ సువాసన వారిలో నుండి సుదూర ప్రాంతాలకు సహితం వ్యాపిస్తుంది. ప్రియులారా! మీ ప్రతిభ ప్రకాశిస్తుందా? మీలోనుండి క్రీస్తు సువాసన సుదూరప్రాంతాలకు వ్యాపిస్తుందా? కనీసం మీ ప్రాంతంలోనైనా వ్యాపిస్తూ గుభాళిస్తోందా? లేకుంటే దేవునిలో ఉన్నామన్న భ్రమపడుతూ బ్రతుకును నిర్వీర్యంగా వెళ్లదీస్తున్న వారిక్రిందేలెక్క! ఈ కోవలో మీరుంటే దేవుని దృష్టిలో భ్రష్టులే సుమా! మనలో అనేకులు క్రీస్తును నమ్మక ముందు భ్రష్టులన్న సాక్ష్యాలు వింటుంటాం. లోకంలో వారు భ్రష్టులుగా నున్ననూ వారు మార్పుచెందుటకు కారణం లేఖనాల ద్వారా వారు నమ్మిన యేసే. ప్రభువైన యేసే వారిని ఈ లోకంలో భ్రష్టత్వం నుండి విడిపించారని తర్వాతి కాలంలో వారే సాక్ష్యాలు చెబుతుంటారు. అట్టివారిలో నేను నీవు లేక మరెందరో ఉండొచ్చు. అందుకెన్నో ఉదాహరణలు మనకున్నాయి. కానీ క్రీస్తులోనున్న తర్వాత రాను రాను భ్రష్టత్వానికి లోనగు వారిని ఎవరు బాగుచేస్తారు. దేవునిలో అనగా వాక్యంలో భ్రష్టత్వం ఉన్నవారు మరి బాగుపడరు! కాబట్టి మనలో ఎవరూ వాక్యభ్రష్టులుగా ఉండరాదన్నది నా భావన...

**★ ఆత్మలను రక్షించు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి.**

వాక్యాన్ని ప్రేమించి అనుదినం ఎరుగుతూ బలపడేవారు ఎట్టి పరిస్థితుల్లోను భ్రష్టులవరు. వారిని నడిపించేది, కాపాడేది ఆ వాక్యమే. ఎందుకనగా 'వాక్యమే దేవుడు'.

**★ ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది**

క్రైస్తవులమైన మనందరిలో కార్యసిద్ధి కలిగేందుకు వాక్యమెరుగుట తప్పని సరి. వాక్యమును ఎరుగుటంటే.. తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తుని ఎరుగుటయే. తండ్రీ కుమారులను అనుదినం వాక్యం ద్వారా ఎరుగుతూ ధ్యానించు వారికి లోటేం ఉంటుంది? ఉండదు గాక ఉండదు. వాక్యంలోనే దైవోద్దేశాలన్నీ ప్రస్ఫుటంగా కన్పడతాయి. తద్వారా దేవుని మనసెరిగి మసలుకొంటాం. అంతకు మించిన భాగ్యం మరోటుందని నా కన్పించట్లే! మరి మీకూ?

**★ సకలాశీర్వచనస్తోత్రములకు 'మించిన' నీ ఘనమైన 'నామము' స్తుతింపబడును గాక**

చదివారుగా... అన్ని రకాల ఆశీర్వాద వచనాలు, స్తోత్రముల 'కంటే' దేవుని ఘనమైన 'నామము' స్తుతింపబడాలని దేవుని చిత్తం. ఆ యన 'నామము' యేసుకి ఇవ్వబడిందని మరో చోట బైబిలు సాక్ష్యమిస్తుంది. యేసే 'వాక్యమని' ఇంకో లేఖనం చెప్తుంది. కాబట్టి వాక్యాసక్తి లేని వారు ఘనతకు పాత్రులవలేరు. వాక్యాన్ని గూర్చి దేవుడు ఇచ్చిన మరో సాక్షాన్ని చదవండి...

**★ నీ 'నామమంతటికంటే' నీ విచ్చిన 'వాక్యమును' నీవు ' గొప్పజేసి' యున్నావు**

తన భక్తునిచే పై లేఖనాన్ని మనందరికి సాక్ష్యంగా దేవుడు వ్రాయించారు. అందువల్ల నేను మరోసారి మీకు తెలియజేస్తున్న దేమనగా..వాక్యాన్ని ప్రేమించండి! ధ్యానించండి!! మిమ్మల్ని కూడా 'గొప్ప' చేసే అవకాశాన్ని దేవునికివ్వండి!!! ప్రభువు మాటచొప్పున ఆయనయొద్ద వాక్యం నేర్చుకుంటూ అనేక దైవలేఖనమర్మాలను,గూఢాంశాలను ఆలవోకగా అనేకులకు వివరించు'భాగ్యాన్ని' మా కుటుంబానికి ఇచ్చిన 'దేవునికి స్తోత్రము'. నాకు ముందున్న తరము, నా తరము, తరువాతి తరములోను మాబోటి వారిని దేవుడు ఎన్నుకొని తన కార్యాలను చేయించుకోగలరు. అందుకు సాదృశ్యంగా బైబిల్లో గల అనేక భక్తుల జీవితాలు కన్పడతాయి. అట్టి ఆశీర్వాదాన్ని మా కుటుంబంలోను నెరవేస్తున్న 'దేవునికి స్తోత్రము'.

# ఇలా ఉన్నారేమో...?!

## సరిచూచుకోండి... సరిచేసుకోండి!!

ఇప్పుడు వెబ్‌సైట్‌లో... క్రైస్తవనాడు
www.christavanaadu.com


# యేసు చేసిన, చేయమన్న పరిచర్యలంటే ఇవేనా...?

**❑ ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు! ❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు! ❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్లు అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు! ❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్తమంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని.. ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు! ❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు! ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, స్వస్థత లేక బాగుపడిన వారి అడ్రసు మాత్రం చెప్పరు.**

*రాబోవు క్రైస్తవనాడుల్లో పై వాటికి సంబంధించిన వివరణలు వరుసగా వస్తాయి. చదవండి! అలాంటి వారిని నిలబెట్టి ప్రశ్నించి, సరిచేయండి!!*
*మీ దృష్టిలోనూ ఇప్పటికే ఎవరైనా అలాంటివారు ఉంటే మాకు వెంటనే తెలియజేయండి.*
*- ఎడిటర్*

# తెలుసుకుందాం!


**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ విద్యార్థుల సంఖ్యాపరంగా ప్రపంచంలోనే అతి పెద్ద పాఠశాల లక్నోలోని 'సిటీ మాంటిస్సోరీ స్కూల్'. అందులో విద్యార్థుల సంఖ్య 25 వేలకు పైమాటే.

❖ అమెరికా రక్షణ సంస్థ ప్రధాన కార్యాలయం 'పెంటగన్ భవనంలో' కిటికీల సంఖ్య 7,754.

❖ అరుదైన పక్షుల్ని మాత్రమే వేటాడేవారిని 'ట్విచర్స్' అంటారు.



❖ ప్రపంచంలో టెలిఫోన్లలో మూడోవంతు ఒక్క అమెరికాలోనే ఉన్నాయి.

❖ ప్రచురణ రంగంలో పుస్తకానికి ఎడమవైపు ఉండే పేజీని వెర్సో అనీ, కుడి పేజీని రెక్టో అనీ వ్యవహరిస్తారు.

❖ ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు వినియోగించే వస్తువు 'ఇంధనం'. రెండోస్థానం కాఫీది.

❖ బాస్కెట్‌బాల్ ఆటలో బాల్‌ను వేసే రింగ్‌ని 'హూప్' అంటారు.



❖ ఒకసర్వే ప్రకారం ప్రపంచంలో అత్యధికులు అసహ్యించుకొని భయపడే జీవి పాము.

❖ గోళ్లు, జుట్టు ఈ రెండింటి మూలపదార్థం ఒక్కటే... 'కెరటిన్'.

❖ 1935లో అబార్షన్‌ను చట్టబద్ధం చేసిన తొలిదేశం 'ఐస్‌లాండ్'

❖ అలెగ్జాండర్ ది గ్రేట్, జూలియస్ సీజర్... ఈ ఇద్దరు మహాచక్రవర్తులకూ మూర్ఛరోగం ఉంది.

❖ మానవ ప్రత్యుత్పత్తి అవయవాయలను పోలిన వస్తువులను అమ్మడం, కొనడం, కలిగి ఉండటం 'అలబామా'(అమెరికా)లో నిషిద్ధం.


❖ ఉత్తర, దక్షిణ ధ్రువాల వద్ద కన్నా భూమధ్యరేఖ దగ్గర మనిషి 226.80 గ్రాములు లేదా అంతకన్నా ఎక్కువ బరువు అధికంగా తూగుతాడు. అక్కడ భూమ్యాకర్షణ శక్తి ఒకింత ఎక్కువ ఉండటమే అందుకుగల కారణం.

❖ మొట్టమొదటి కమర్షియల్ మైక్రోవేవ్ ఒవెన్ పేరు '1161 రాడారేంజ్' అది ఫ్రిజ్ సైజులో ఉండేది.

❖ ఆస్కార్ ప్రతిమ బరువు 3.85 కిలోలు.

❖ ఇండోనేషియాలో సుమారు 365 రకాల భాషలు మాట్లాడే ప్రజలున్నారు.

❖ నరకం అంటే భయపడటాన్ని స్టిగియోఫోబియా అంటారు.



క్రైస్తవ్యాన్ని దాని ఔనత్యాన్ని చాటి చెప్పేందుకు
50 మంది కవులు, రచయితలు పాల్గొంటున్న

# క్రైస్తవ కవి సమ్మేళనం

2010 అక్టోబర్ 1 నుండి 3 వరకు
వేదిక : విశాఖ తీరం

వై.యం.సి.ఎ. ఆధ్వర్యంలో

ముఖ్య అతిథి
రెవ. దాసు బాబు గారు

విశిష్ట అతిథి
వందేమాతరం శ్రీనివాస్ గారు
మరియు
పురుషోత్తమ చౌదరి ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు

సందర్భం
పురుషోత్తమ చౌదరి 208వ జయంతి

ప్రత్యేకం
డా.ఎన్. జయకుమార్ రావు గారి
"మనసులోతుల్లోకి దూరి"
కవితాసంకలనం ఆవిష్కరణం

నిర్వాహణ కమిటీ
డా. ఎం. జయకుమార్ రావు గారు,
డా. కొండెపోగు బి. డేవిడ్ లివింగ్ స్టన్
బ్రదర్ బెల్లంకొండ శివాజీరాజు

అందరూ ఆహ్వానితులే

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | అది స్వర్గం - ఇది నరకం

అతడు పైకి సౌమ్యంగా కనిపిస్తాడు. చూపుల లోతులు చూస్తే మాత్రం అండ పిండ బ్రహ్మాండాలను అరచేతిలో ఇముడ్చుకున్నాడా అనిపిస్తుంది. ఒకరోజు, చుట్టూ గుమిగూడిన జనానికి ఓ కథ చెప్పాడు.

గింజలు చల్లడానికి వెళ్లిన రైతుకథ. దారి పక్కన వడ్ల గింజలు పక్షుల పాలయ్యాయి. మట్టి లోతుగా లేని రాతి నేలమీద పడ్డవి వేరులోతుగా పారక మొలిచినట్టే మొలిచి సూర్యరశ్మి వేడికి వాడిపోయి, ఎండిపోయాయి. ముళ్ల మొక్కల్లో పడ్డ వాటిని అవి పెరగనివ్వలేదు. కొన్ని గింజలు మాత్రం సారవంతమైన నేలమీద పడ్డాయి. కుప్పలు తెప్పలుగా పండింది పంట.

ఎవరికి ఎంతవరకు అర్థమైందోగానీ, శిష్యులకు మాత్రం అంతరార్థం ఆయనే విప్పి చెప్పాడు. రైతు, దైవ వార్తాహరుడు. గింజలు దైవసందేశాలు. గింజలు పడ్డ స్థలాలు మానవ హృదయాలు, కొందరు దారినపోతూ విన్నట్టుగా వింటారు. దుష్ట స్నేహితులనే పక్షులు ఆ మాటలను నాటుకోనివ్వవు. కొందరు సందేశాలు వింటారు, మెచ్చుకుంటారు. ఇకనుండి మంచిగా ఉంటామని నిర్ణయించుకుంటారు. మాటలు నాటుకున్నా మట్టిలో లోతులేక వేరు పారదు. మరొక రకం మనుషులుంటారు, స్వామివారి సందేశాలు వింటారు. అవతలకు వెళ్ళగానే సంసార సాగరం వారిని ముంచేస్తుంది. ముళ్ళమొక్కల్లో పడతారు. మత్తుగా పడుకునే గొంగళి పురుగులు చిరిగిన కోట్లున్న కోటీశ్వరరావులు. వీపున పాపాల మూటలున్న వీరేశ్వరరావులు, యోగీశ్వరుల్లా నటించే జోగీశ్వరరావులు, నిరుపయోగంగా చనిపోయే నీరేశ్వరరావులు, ముళ్ల పొదలు మొక్కల్ని తొక్కేస్తాయి. సత్య సందేశాలకు సత్ఫలితాలు శూన్యం.

ఇక ఉత్తములుంటారు సుసందేశాలు సూటిగా నాటుకుంటాయి. బ్రతుకు బాటను మార్చుకుంటారు. కుంచెడు మంచి మాటల గింజలు సంచుల కొద్దీ ధాన్యాన్ని పండిస్తాయి. ముప్పయి, అరవై, నూరంతలపంట, సత్సందేశాలు కొందరికి ఫలం, కొందరికి నిష్ఫలం.

ఈలోకోత్తర సందేశాన్ని అందించినవారు యేసుక్రీస్తు. చిన్నరైతన్న సౌమ్యంలో చిదంబర రహస్యాలు, ఇందులో పాపపుణ్యాల ప్రసక్తి ఉంది. నీతి మాటల లోతులున్నాయి. ఇలాంటి బోధలు కోకొల్లలుగా ఉన్న పుస్తకం బైబిల్లో భాగమైన 'కొత్త నిబంధన' గ్రంథం. క్రైస్తవేతరులకు చక్కగా బోధపడే సులభశైలిలో వెలువడింది. 564 పేజీలు, పోస్టుకార్డుమీద వ్రాస్తేచాలు, మీ చిరునామాకు ఉచితంగా పంపిస్తాం.


**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,
సీతమ్మధార, విశాఖపట్నం-13.


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


# CBCNC ఆస్తుల పరిరక్షణకై 'ఛలో కాకినాడ' సక్సెస్


## సంఘమిత్ర ఆర్. ఎస్. జాన్ X డా. ఎం. రత్నకుమార్


సంఘమిత్ర ఆర్. ఎస్. జాన్

*సెప్టెంబర్2, కాకినాడ :* విజయనగరం సిమ్స్ బాప్టిస్టు సంఘ సెక్రటరీ సంఘమిత్ర ఆర్. ఎస్. జాన్ 'ఛలోకాకినాడ' అంటూ బాప్టిస్టు సంఘాల్లో కొన్ని గ్రూపులను సంఘటితం చేసారు. కాకినాడలో డా. ఎం. రత్నకుమార్ ఆక్రమించుకొన్న 'క్రైస్తవ ఆస్తులను' స్వాధీనపరచుకోవాలంటూ కాకినాడ జాయింట్ కలెక్టరుకు వినతిపత్రం అందించారు. అదనపు జాయింట్ కలెక్టరును కూడా కలిసారు. అంతకుముందే అవనిగడ్డ నుంచి ఇచ్ఛాపురం వరకు గల కొందరు ముఖ్య బాప్టిస్టు నాయకులతో కాకినాడ గల స్థానిక బాప్టిస్టు చర్చిలో సమావేశం నిర్వహించారు. అందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేసారు. సంఘమిత్ర ఆర్ఎస్ జాన్ మరియు టిడియస్ కుమార్‌ల ఆధ్వర్యంలో సిబిసియన్‌సికి సంబంధించిన క్రైస్తవ ఆస్తులను కాపాడేందుకు గతనెలలోనే విజయనగరంలో అందరూ సంఘటితమయ్యారు. కాకినాడలో క్రైస్తవ ఆస్తులకు సంబంధించిన వివాదాలపై జాయింట్ కలెక్టర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. సంఘమిత్ర ఆర్ ఎస్ జాన్ ఆధ్వర్యాన వెళ్లిన నాయకులకు ఈ విషయంలో అధికార్లు తగిన హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. చూడాలి మరి, తానే ప్రెసిడెంట్‌గా 'కొందరి' సహకారం వల్ల విశాఖలో ప్రకటించుకున్న డా.ఎం. రత్నకుమార్ ఎలాంటి ఎత్తులు వేస్తారో! దాన్నెలా ఆర్ ఎస్ జాన్ బృందం రాజ్యాంగబద్ధంగా ఎదుర్కొంటారో!! ఏదేమైనా సి.బి.సి.యన్.సి. ఆస్తులు అన్యాక్రాంతమవకుంటే ఎందరో క్రైస్తవులకు అవి ఆశీర్వాదంగా మారగలవని అనేకమంది నాయకుల అభిప్రాయం. ఇప్పటికే ఈ ఆస్తుల గొడవల్లోనున్న కుటుంబాలెన్నో దేవుని ఉగ్రతను చవిచూసాయని. తద్వారా ఎందరో నాశనమై తమకున్న సాక్ష్యాన్ని పోగొట్టుకున్నారని, అడ్డదారుల్లో సి.బి.సి.యన్.సి. ఆస్తులను అమ్ముకుంటున్న వారు ఎంతవేగంగా గుర్తిస్తే అంతమంచిదన్న వారూ లేకపోలేదు. దేవుని తుది నిర్ణయమెలా ఉంటుందో.. దేవుని ఉగ్రత ఎవరిపై కుమ్మరించబడుతుందో.. ఏం జరగనుందోనన్న భయంగల కుటుంబాలూ బాప్టిస్టుల్లోనూ అనేకులున్నారు. వేచి చూద్దాం... దేవుని నిర్ణయమెలా ఉంటుందో.


వేదికనలంకరించిన బాప్టిస్టు ప్రముఖులు


హాజరైన బాప్టిస్టు నాయకులు


అధికారులతో సిబిసియన్‌సి నాయకులు సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్ తదితరులు



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*